## రహదారి నిర్మించాలని విజ్ఞప్తి

**ప్రజాశక్తి - రౌతులపూడి**

ప్రభుత్వాలు ఎన్ని మారిన తమ గ్రామానికి రహదారి నిర్మాణం చేపట్టడం లేదంటూ గిన్నిలారం గ్రామస్తులు చాకిరేవుపాలెం గ్రామానికి వచ్చిన ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. జల్దం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గోము రత్నం ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆమెకు వినతి పత్రం అందజేశారు. రహదారి లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నామని, రేషన్, నిత్యవసర సరుకులు నిమిత్తం ప్రయాణించాలన్న ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిని తక్షణమే నిర్మించి తమ గ్రామస్తుల ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు.

# లంక గ్రామాల్లోకి వరద నీరు

- 6.14 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల
- ఆందోళనలో లంకగ్రామాలు

**ప్రజాశక్తి- యంత్రాంగం**

**కొవ్వూరు** గోదావరి వరద నెమ్మదిగా శాంతిస్తోంది. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు 7,29,599 క్యూసెక్కుల వరద నీరు చేరింది. సాయంత్రం 6 గంటలకు నెమ్మదిగా తగ్గుతూ 6,14,762 క్యూసెక్కులకు చేరింది. ఎగువన భద్రాచలంలో సైతం నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. శనివారం సాయంత్రం 6 గంటలకు 41.10 ఉన్న నీటిమట్టం ఆదివారం సాయంత్రానికి 10 అడుగుల మేరకు తగ్గింది. సోమవారం సాయంత్రానికి వరద సాధారణ స్థితికి చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో గోదావరి వరదను తిలకించేందుకు భారీ సంఖ్యలో స్థానికులు చేరుకున్నారు. కొత్త గోదావరి నీటిలో పూలు పసుపు కుంకుమ

**ఆందోళనలో లంక గ్రామాలు**

**మామిడికుదురు** గోదావరి వరద భద్రాచలం వద్ద నెమ్మదిగా తగ్గుముఖం పట్టినప్పటికీ ధవళేశ్వరం బ్యారేజీకి దిగువన ఉన్న అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆదివారం నుంచి వశిష్ట, వైనతేయ, గౌతమి, వృద్ధ గౌతమి, తొగరపాయలలో వరద ఉధృతి పెరుగుతోంది. అప్పనపల్లి ఘాట్ వద్ద అమృతలింగేశ్వర స్వామి ఆలయం వరద నీట మునిగింది. అప్పనపల్లి, బి.దొడ్డవరం, పెదపట్నం లంకకు వెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రహదారి పాటురేవులో ఆదివారం వరద నీరు ప్రవేశించింది. కాజ్‌వే మునిగితే రక్షణగా ఆర్ అండ్ బి అధికారులు కాజ్‌వేకి ఇరువైపులా ఎర్రజెండాలు అమర్చారు. పాశర్లపూడి బాడవ రేవులో సానఘట్టం, సమీపంలో పడవ విహార కేంద్రం వద్ద వరద నీరు పోటెత్తుతోంది పెదపట్నం మధ్యలో పశుగ్రాసం వరద నీట మునగడంతో రైతులు పడవలపై పశుగాసం తరలింపు చర్యలు చేపట్టారు వశిష్ట నదీ పాయ మధ్యలో ఉన్న తాత్కాలిక రహదారి కొట్టుకుపోవడంతో రెండు రోజులనుంచి బూరుగులంక, అరిగెలవారి పేట, ఊడిమూడిలంక, జి.పెద పూడి లంక గ్రామాలకు రవాణా వ్యవస్థ స్తంభించి పోయింది ఫలితంగా మరపడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. రానున్న రెండు రోజుల్లో వరద మరింత పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు పడవలు ఏర్పాటు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా కనకాయ లంక కాజ్ వేపై వరద నీరు ప్రవేశించడంతో వారు పి.గన్నవరం ప్రాంతానికి రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు.

కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో వరద ఉధృతిని తిలకిస్తున్న స్థానికులు

**సఖినేటిపల్లి** మండలంలోని వశిష్ట గోదావరి వరద నీటితో పరవళ్లు తొక్కుతోంది. సముద్రపు నీరు ఉప్పునీటితో నిండుగా కనిపించే గోదావరి జలాలు ఒండ్రు మట్టితో కలిసిన ఎర్రటి నీరు సాగర సంగమం వద్ద సముద్ర నీటిలో కలుస్తూ వరద ప్రభావాన్ని సూచిస్తున్నాయి. మండలంలోని గొంది, గుడిమూల, రామేశ్వరం, సఖినేటిపల్లి లంక, అప్పనరామునిలంక గ్రామాల లోతట్టు ప్రాంత నివాసులకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అధికారులు సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. గోదావరి వరద గ్రామాలను తాకినట్లయితే తాగునీరు, బోట్లు, ఆహారం, నిత్యవసరాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులతో రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు మాట్లాడి ప్రజల సహాయం కోరారు. సఖినేటిపల్లిరేవు, నరసాపురం మధ్య నిర్వహిస్తున్న ప్రయాణికుల పంటు రాకపోకలు ఆదివారం యథావిధిగా సాగింది.

సఖినేటిపల్లి రేవులో పంటు రాకపోకలు

వరద నీటిలో అప్పనపల్లి స్నానఘట్టం

సాగునీటి కోసం ఎంఎల్ఎ దాట్లకు వినతిపత్రం ఇస్తున్న రైతులు

## సాగునీరు అందించాలని వినతి

**ప్రజాశక్తి - తాళ్లరేవు**

మండలంలోని శివారు భూములకు సాగునీరు అందించేలా కృషి చేయాలని పలువురు రైతులు ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు కోరారు. ఆదివారం మండలంలోని పోలేకుర్రులో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేం దుకు వచ్చిన ఎంఎల్ఎను రైతులు దున్న నాగరాజు, మట్టపర్తి సత్యనారాయణ, వెంటపల్లి భీమేశ్వరరావు, కుడిపూడి రమణ, కంచుస్థంభం రాము కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గోదావరి నుంచి వేలాది క్యూసెక్కులు నీరు సముద్రంలోకి వదులుతున్నారు తప్ప రైతాంగం అవసరాలకు సరిపడా నీరు అందించడం లేదన్నారు. పోలేకుర్రు నీటి సంఘం పరిధితో పాటు, కోరంగి కెనాల్, పత్తికొంది కాలువపై నారుమల్లు, ఎద జల్లిన నారు ఎండిపోతుందని తెలిపారు. రైతుల ఆవేదనను దృష్టిలో పెట్టుకుని స్పందించిన ఎంఎల్ఎ ధవలేశ్వరం ఇరిగేషన్ ఎస్ఇతో ఫోన్‌లో మాట్లాడారు. రెండు రోజుల్లో సాగునీటి సమస్య అధిగమించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు మాట ఇచ్చినట్లు ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, చిక్కాల రామచంద్రరావు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేగేసిన భాస్కరరాజు, పోలేకురు నీటి సంఘం అధ్యక్షులు అల్లూరి రామకృష్ణరాజు, టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, ధూళిపూడి బాబీ, వాడ్రేవు వీరబాబు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో మోసం గ్యారంటీ

**ప్రజాశక్తి - ప్రత్తిపాడు**

చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా ప్రజలు మోసపోవడమన్నది గ్యారెంటీ అని నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు విమర్శించారు. మండలంలో పెద శంకర్ల పూడి గ్రామంలో ఎగులమ్మ తల్లి జాతరలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టడంలో ఎలాంటి తప్పు లేదన్నారు. చంద్రబాబు ఎన్నికల హామీల మోసాలపై క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరించడం అంటే ప్రభుత్వంపై ప్రజల్లో మద్దతు ఉందా? లేదా? అన్నది స్పష్టం అవుతుందన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు అబద్దాలకు మోసపు మాటలతో అధికారంలోకి రావడం తర్వాత ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబుకు మించిన బ్రాండ్ అంబాసిడర్ లేరన్నారు. ఇంటిలో అందరూ పిల్లలకు తల్లికి వందనం ఇస్తామంటూ కొర్రిలతో పిల్లలకు ఎందుకు మోసం చేశారని నిలదీశారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకువెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిశెట్టి నాని, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవింద్, దలే చిట్టిబాబు, ఏపూరి రామారావు, దలే నల్లబాబు, గుడాల వెంకటరత్నం, శేరు కృష్ణ, జువ్విన వీర్రాజు పాల్గొన్నారు.

కార్యకర్తలతో మాట్లాడుతున్న గిరిబాబు

## రిజర్వాయర్ నిర్వహణ ప్రశ్నార్థకం

**ప్రజాశక్తి - ఏలేశ్వరం**

మెట్ట ప్రాంత జీవనాడిగా, రైతాం గానికి వరదాయినిగా ఉన్న ఏలేరు రిజర్వాయర్ సిబ్బంది కొరతతో నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. 98 వేల ఎకరాల ఆయకట్టు కలిగి, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నీరు అందిస్తున్న ఏలేరు రిజర్వాయర్ కార్యాలయంలో 100 మందికి పైగా సిబ్బంది ఉండేవారు. ప్రస్తుతం కేవలం 33 మంది సిబ్బంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఏలేరు 2, 3 సబ్ డివిజన్లలో డివిజనల్ ఇంజనీర్ ధవళేశ్వరం నుంచి డిప్యూటేషన్‌పై విధులు నిర్వహి స్తున్నారు. ముగ్గురు ఎఇలు విధుల్లో ఉండాలి. అయితే ప్రస్తుతం ఒక్క ఎఇ కూడా లేరు. ఏడు గురు జెఇలకు ముగ్గురు మాత్రమే ఉన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కార్యాలయ సిబ్బంది కనీసం లేరు. హెడ్ మాన్ మజ్దూర్‌లు ఆరుగురికి గాను ఒకరు, మ్యాన్ మజ్దూర్లు 17 మందికి ఇద్దరు, ఉమెన్ మజ్దూర్లు ఏడుగురికి ఇద్దరు విధులు నిర్వర్తిస్తుం డగా ప్రాజెక్టుకు ముఖ్యమైన పిట్టర్ పోస్టు ఎప్పటినుంచో ఖాళీగా ఉంది. ప్రస్తుత వర్షాకాల

పరిస్థితుల్లో వరదలు వస్తే పరిస్థితి ఏమిటనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. ప్రాజెక్ట్ నిర్వహణ లోపంతో ప్రాజెక్ట్ గట్లు, ప్రాజెక్టుకు వెళ్లే రహదారి తుప్పలు మొక్కలతో నిండిపోవడంతో విధులు ఎలా నిర్వహించాలో ఉన్న సిబ్బందికి అర్థం కావడం లేదు. ప్రాజెక్టు గేట్లు తుప్పపట్టి పోవడం తోపాటు, ఎంతోకాలంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేయడం కష్టంగా మారనుంది. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్ట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## త్రిసభ్య కమిటీల బాధ్యతల స్వీకరణ

**ప్రజాశక్తి - యంత్రాంగం**

**గండేపల్లి:** సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని త్రి సభ్య కమిటీ ఛైర్మన్ దిడ్డి వెంకట్రాజు అన్నారు. ఆదివారం మండలంలోని మల్లేపల్లి సొసైటీలో నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టింది. సొసైటీ సెక్రటరీ సింగులూరి వీర్రాజు ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా దిడ్డి వెంకట్రాజు, సభ్యులుగా వెలిది సుబ్రహ్మణ్యం, ఇల్లంకుల గురునాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వెంకట్రాజు మాట్లాడుతూ సహకార పరపతి సంఘం కార్యకలాపాలను పారదర్శకంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నూతన పాలకవర్గం పని చేస్తుందన్నారు. సొసైటీ నుంచి రైతులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అలాగే రైతులకు తక్కువ వడ్డీపై రుణాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, మార్కెటింగ్ సహకారం, సాగునీటి ప్రాజెక్టులపై అవగాహన పెంపు వంటి అంశాలపై, సమగ్ర కార్యచరణ చేపడతామని సొసైటీలో రైతులకు అవినీతి లేని పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఇకనుంచి రైతు అరచేతి మొబైల్‌లోనే సొసైటీ పాలన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు తెలగరెడ్డి భద్రరావు, బలిరెడ్డి గంగరాజు, కాటేపల్లి భద్రం, గ్రంధి నాగ సుబ్రహ్మణ్యం, గ్రంధి నాగబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు. **కిర్లంపూడి:** కిర్లంపూడి వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్‌గా కుర్ల చిన్నబాబు, డైరెక్టర్లు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఛైర్మన్, డైరెక్టర్లను టిడిపి నాయకులు, కార్యకర్తలు సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం సిఇఒ పంపన రమణ, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఛైర్మన్ చిన్నబాబు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే తన ప్రథమ లక్ష్యమని అన్నారు. పరిపాలనలో పారదర్శకతతో పాటు రైతులకు విత్తనాలు, ఎరువులు, రుణాల సరఫరా మెరుగుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటిబాబు, నాయకులు తూము కుమార్, గుడాల రాంబాబు, కాళ్ళ వెంకటేష్, గండే కాశి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **కాజులూరు:** రైతు శ్రేయసే ప్రధాన లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని కాజులూరు సహకార సంఘం అధ్యక్షులు యాళ్ల వెంకటరమణ అన్నారు. ఆదివారం స్థానిక సహకార సంఘ భవనంలో త్రిసభ్య కమిటీ అధ్యక్షులుగా యాళ్ల వెంకటరమణ, సభ్యులుగా కొండమూరి సూర్యభాస్కర్‌రావు, వాసంశెట్టి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ గత రెండు పర్యాయలు సహకార సంఘం అధ్యక్షునిగా పనిచేసి రైతులు మన్నలను పొందానన్నారు. మూడోసారి అధ్యక్షులుగా తన వల్ల రైతులకు అభివృద్ధి జరుగుతుందని నమ్మకంతో మంత్రి సుభాష్ ఈ పదవికి ఎంపిక చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యాళ్ళ కృష్ణారావు, జనసేన మండల కన్వీనర్ అన్యం శ్రీరామచంద్రమూర్తి, స్థానిక నాయకులు చోడిశెట్టి శ్రీనివాస్, నాని, సలాది నానాజీ, సిఇఒ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడిలో బాధ్యతలు స్వీకరిస్తున్న నూతన కమిటీ

కాజులూరులో ఛైర్మన్‌ను అభినందిస్తున్న నాయకులు

గండేపలిలలో ఛైర్మన్‌ను సత్కరిస్తున్న నాయకులు

## ఉచిత మెగా వైద్య శిబిరం

**ప్రజాశక్తి - పెద్దాపురం**

మండలంలోని కొండపల్లి గ్రామంలో ఆదివారం కాకినాడ మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, ఇసిజి పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మాధవరావు, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ దివ్య, జనరల్ మెడిసిన్ విజయ్‌కుమార్, ఆసుపత్రి సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సేవలందించారు.

వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు

## ఘనంగా 'పాలకుర్తి' పుట్టినరోజు

**ప్రజాశక్తి - సామర్లకోట**

జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసాచారి చౌదరి పుట్టినరోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని జి.మేడ పాడు గ్రామంలో శ్రీనుబాబు స్వగృహంలో నిర్వహిం చిన కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని కేక్ కట్ చేసి అందరికీ తినిపించారు. ఈ సందర్భంగా అభివృద్ధికి కృషి చేస్తున్న శ్రీనుబాబును మంత్రి అభినందించారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొళ్ల వెంకటరమణ, నాయకులు తొటకూర శ్రీనివాస్, గుమ్మల్ల రామకృష్ణ, ముశిరెడ్డి శ్రీరాములు, పెంకె వెంకటేష్, చికట్ల వెంకటేష్, కుర్ర రాజు, తదితరులు పాల్గొన్నారు

మంత్రితో కలిసి కేక్‌ను కట్ చేస్తున్న పాలకుర్తి

## జిజిహెచ్‌లో ముగిసిన గైనిక్ సదస్సు

**ప్రజాశక్తి - కాకినాడ**

ఆంధ్రప్రదేశ్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఒబిస్ట్రిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ(ఎపిసిఒజి) ఆధ్వర్యంలో స్థానిక రంగరాయ మెడికల్ కళాశాల ఆడిటోరి యంలో 2 రోజుల పాటు నిర్వహించిన సైంటిఫిక్ ప్రోగ్రాం ఆదివారంతో ముగిసింది. ఈ సదస్సుకు సుమారు 1300 మంది వైద్యులు ఆంధ్ర, తెలంగా ణలతో పాటుగా 15 మంది జాతీయ స్థాయిలో హాజరయ్యారు. ఈ సదస్సులో నూతన ప్రసూతి వైద్య విధానంపైనా, వైద్య రంగంలో వస్తున్న ఆవిష్కర ణలను చర్చించారు. నూతన ఆలోచనలతో శస్త్ర చికిత్స చేసే విధానాలను నిపుణులు వివరించారు. కుట్టు కోత లేకుండా శస్త్ర చికిత్స చేసే విధానాలను వివరించారు. కోలా శశికళ, పద్మశ్రీ మంజుల అన గాని, కలకత్తాకు చెందిన భాస్కర్‌షా, శాంతకుమారి నూతన వైద్య విధానం, ఇతర అంశాలపై వివరించా రు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ పర్యవేక్షకులు డాక్టర్ ఎస్.లావణ్యకుమారి, ఎపిసిఒజి సభ్యులు వై.అనురా గమయి, వి.గీతశ్రీ, లక్ష్మీకిరణ్, రవికుమార్, శ్రీధర్, సత్యవతి, కె.సత్యనారాయణ, సరస్వతి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'




## మంచిని వివరించడానికే తొలి అడుగు

**ప్రజాశక్తి - యంత్రాంగం**

**జిల్లాలోని పలు మండలాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఆదివారం జరిగింది. సామర్లకోట మండలంలో మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.**

**సామర్లకోట** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చేసిన అభివృద్ధిని, మంచిన ప్రజలకు వివరించడానికే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని జి.మేడపాడు గ్రామంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ 2014-19 కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో రాజధాని అభివృద్ధి, పోలవరం, పరిశ్రమలు అభివృద్ధి వంటి కార్యక్రమాలు చేపట్టిన ఓటమి చవిచూడవలసి వచ్చిం దన్నారు. ఓటమికి కారణాలు విశ్లేషించగా అప్పట్లో చేసిన అభివృద్ధిపై ప్రజలకు సక్రమంగా వివరించలేకపోయామని గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఏడాది పరిపాలనపై ప్రజలకు మంచి ప్రభుత్వము ఎన్నుకున్నామన్న నమ్మకం కలిగించేందుకు సుపరి పాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిరుద్యోగ యువతకు 20 లక్షలు ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు అను మతులు ఇస్తున్నట్లు చెప్పారు. వైసిపి నేతలు వేషాలు మానుకోకపోతే మరో 10 ఏళ్ల పాటు ప్రజలు ఓటుతో అధికారానికి దూరంగా ఉంచు తారని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బోళ్ల వెంకటరమణ, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీనుబాబు, టిడిపి నాయకులు తొటకూర శ్రీనివాస్, గుమ్మల్ల రామకష్ణ, ముశిరెడ్డి శ్రీరాములు, పెంకె వెంకటేష్, చికట్ల వెంకటేష్, కుర్ర రాజు, గొల్లపల్లి సర్వేశ్వరరావు పాల్గొన్నారు. తొలుత మంత్రి కొండపల్లికి సామర్లకోట రైల్వే స్టేషన్‌లో టిడిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన ఆయనకు నియోజకవర్గ టిడిపి శ్రేణులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. **జగ్గంపేట** మండలంలోని మల్లిసాల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పైడిపాల సూరిబాబు, పైడిపాల సత్తిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల్ల అనంతలక్ష్మి పాల్గొన్నారు. **రౌతులపూడి** మండలంలోని సబ్ ప్లాన్ ఏజెన్సీ గ్రామమైన జల్దం గ్రామపంచాయతీ చాకిరేవుపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్గంపేటలో మహిళతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

రౌతులపూడిలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ సత్యప్రభ

సామర్లకోటలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాసరావు

**తాళ్లరేవు** మండలంలోని పోలేకురులో స్థానిక గ్రామ కమిటీ అధ్యక్షులు వడ్లమూరి సతీష్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోపూరి వెంకటేశ్వరరావు, ఉంగరాల వెంకటేశ్వరరావు, కట్ట త్రిమూర్తులు, పొన్నమండ రామలక్ష్మి, మోర్తా భైరవమూర్తి పాల్గొన్నారు. **పెద్దాపురం** మండలంలోని దివిలి, తాటిపర్తి గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఆదివారం జరిగింది. టిడిపి శ్రేణులు ఇంటింటికి వెళ్ళి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మాజీ అధ్యక్షులు కొత్తిం వెంకటశ్రీనివాసరావు, తాటిపర్తి గ్రామ కమిటీ అధ్యక్షులు కొమ్మిరెడ్డి బుజ్జి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మొయిళ్ళ కృష్ణమూర్తి, గుమ్ములూరు శ్రీను, గోపు సురేంద్ర, సమ్మిటి సురేంద్ర, ఎగ్గాడ సత్తిబాబు, రేలంగి సురేష్, రామిశెట్టి శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేలంగి వెంకట్రావు, పాల్గొన్నారు.

## నేరాలు ఘోరాలు

### ఆస్తి తగాదాలో కత్తితో దాడి

ప్రజాశక్తి - కరప

కరప గ్రామం మెరకవీధిలో ఒక కుటుంబంలో ఆస్తి తగాదాల నేపథ్యంలో కత్తితో దాడి చేసినా సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలివి.. గ్రామంలో మేరక వీధిలో బేరి రామకృష్ణ, బేరి రాజరాజేశ్వరి ఒకే ఇంటిలో నివాసం ఉంటున్నారు. వీరిద్దరు ఒకే కుటుంబానికి చెందినవారు. గత కొంతకాలం నుంచి వీరిద్దరి మధ్య ఆస్తి తగాదాలు నడుస్తున్నాయి. ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటలకు బేరి రామ కృష్ణ వియ్యంకుడు అమజాల వీరరాఘవ బిక్కవోలు నుంచి భోజనం క్యారేజ్ పట్టుకుని రామకృష్ణ ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో బేరి రాజరాజేశ్వరి ఆస్తి తగాదా విషయమై రామకృష్ణ, రాఘవతో గొడవ జరుగు తుండగా అదే సమయంలో అక్కడకు బేరి రాజేశ్వరి కొడుకు చంద్రశేఖర్ అక్కడికి వచ్చి వారిద్దరితో గొడవపడి, దగ్గరలో ఉన్న కత్తితో రాఘవ ఎడమ చేతిపై రెండు చోట్ల దాడి చేశాడు. దీంతో అతని చేతి పైన తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సునీత తెలిపారు.

### గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

చొప్పెల్ల పిహెచ్‌సిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. ఆదివారం ఆలమూరు ఎస్ఐ జి.నరేష్ తెలిపిన వివరాలు ఇవి.. శనివారం సుమారు 45 ఏళ్ల వయస్సు కలిగిన, పసుపు, నలుపు చారల టిషర్టు, ముదుర నీలం నిక్కర్ ధరించిన వ్యక్తి చికిత్స నిమిత్తం వచ్చి లోపలికి వెళ్లకుండానే కింద పడిపోయి అపస్మారక స్థితికి వెళ్లిపోయాడన్నారు. వైద్యారోగ్య సిబ్బంది అతనిని లోపలికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందాడన్నారు. దీనిపై వైద్యాధికారి ఎన్.లక్ష్మీ స్నేహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మండపేట ప్రభుత్వాస్పత్రి మార్చురీలో మూడు రోజుల పాటు మృతదేహాన్ని ఉంచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### చోరీల ముఠా అరెస్ట్ : ఐదు బైకులు, చోరీ సొత్తు సీజ్

ప్రజాశక్తి -కొవ్వూరు

ఇటీవల కాలంలో పట్టణంలో వేర్వేరు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు పట్టణ సిఐ పి.విశ్వం తెలిపారు. ఆదివారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ నెల 8న కొవ్వూరులో సంస్కృత పాఠశాల సమీపంలో తొండ్రంకి కుమిరిశెట్టికి చెందిన కూల్ డ్రింక్స్ కూరగాయల దుకాణంలో చోరీకి పాల్పడ్డారు. రూ.3 వేల నగదు, కూల్ డ్రింక్స్, సిగరెట్టు ప్యాకెట్లు, హోమ్ థియేటర్ అపహరించుకుపోయారు. ఈ కేసులో రాజమహేంద్రవరం నామవరం ప్రాంతానికి చెందిన గుడ్ల సతీష్, తమ్మిశెట్టి సాయితో పాటు కొంతమూరుకు చెందిన బొండపల్లి అమృత్‌ను అరెస్ట్ చేశామన్నారు. వీరిని విచారించగా మరో ఐదుచోట్ల కొవ్వూరులో బైకులు దొంగలించినట్టు తేలిందన్నారు. వీరి నుంచి రూ.6 లక్షల సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

### జూదం ఆడుతున్న 9 మంది అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

అచ్చియ్యపాలెంలో జూదం నిర్వహిస్తున్నారనే సమాచారంతో ఎస్ఐ రామ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.18 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

### కోడిపందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురం శివారులో కోడిపందేలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ మెరుపు దాడుల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ దాడిలో రెండు కోడిపుంజులు, రెండు కోడి కత్తులు, పందేల కోసం సిద్ధంగా ఉంచిన రూ.3500 నగదు, బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

### పేకాడుతున్న నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-గోపాలపురం

చెరుకుమిల్లి గ్రామ శివారులో పేకాట స్థావరం దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. చెరుకుమిల్లి గ్రామ శివారులో పామాయిల్ తోటలో పేకాడుతుండగా పోలీస్ స్టేషన్‌కు వచ్చిన సమాచారంపై తమ సిబ్బందితో కలిసి స్థావరంపై దాడి చేసి నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2200 సీజ్ చేసినట్టు తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలు, పేకాట, కోడిపందేలు, గుండాట జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

### వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-రాజానగరం

కుటుంబ కలహాలతో భార్య ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం పాలచర్లలో చోటు చేసుకుంది. సిఐ ప్రసన్న వీరయ్య గౌడ్ తెలిపిన వివరాలు. వేమగిరి ముసలయ్యతో లలిత (33)తో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. భర్తను పనిలోకి ఎందుకు వెళ్లలేదని భార్య ప్రశ్నించడంతో ఇద్దరు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో మనస్తాపం చెందిన భార్య లలిత ఇంట్లో ఫ్యాన్ దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు.

### అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని సబ్ ప్లాన్ ఏజెన్సీ గ్రామమైన జల్దం గ్రామపంచాయతీ చాకిరేవుపాలెం గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ ఆదివారం ప్రారంభించారు. అనంతరం జల జీవన్ మిషన్ నిధులు రూ.12.90 లక్షలతో నిర్మించే ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బి.మణి, టిడిపి మండల అధ్యక్షులు తమరాన సత్యనారాయణ, ఎంపిపి గంటిమల రాజ్యలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు పైల పైడ్రాజు, నాయకులు శ్రీసోమరౌతు చంద్రమౌళి, ఎంపిడిఒ శివరామకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ గౌతమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

## 'ప్రజాశక్తి'తో పశుసంవర్ధక శాఖ జెడి కె.కృష్ణమూర్తి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పశువులకు సోకే ప్రమాదకరమైన వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కె.కృష్ణమూర్తి అన్నారు. జిల్లాలో పశు సంపదను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, జిల్లాలో పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో 76,502 ఆవులు, 2,82,273 గేదెలు, 1,41,229 గొర్రెలు, 1,01,870 మేకలు, 32,48,636 కోళ్లు ఉన్నాయన్నారు. పశువులకు బీమా, వ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను 'ప్రజాశక్తి'కిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.

**పశువుల సంరక్షణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి.?**

ఇటీవల కురిసిన, కురుస్తున్న వర్షాలకు ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో మురుగు నిలిచి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా వెలిశాయి. దీంతో మనుషులే కాదు మూగ జీవాలు కూడా దోమకాటుతో బాధపడుతున్నాయి. దోమ నుంచి పశువులకు కాపాడుకుంటే పాడి పశువుల పోషణ ఆశాజనకంగా ఉంటుంది. లేనిపక్షంలో పశువుల ఆరోగ్యం క్షీణించి, పాల దిగుబడి పడిపోతుంది. ఈ నేపథ్యంలో పశువుల సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

**దోమలతో ఎటువంటి ఇబ్బందులు ఏర్పడతాయి.?**

సాధారణంగా దోమల వల్ల పశువులకు ఇబ్బంది. వర్షాలు పడే సీజన్ కావడంతో సమస్య తీవ్రంగా ఉంటుంది. మురుగులో దోమలు ఉత్పత్తి చెంది పశువులపై ప్రభావం చూపుతాయి. అందువల్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి.

**దోమకాటు వలన ఏయే సమస్యలు వస్తాయి.?**

దోమకాటు వల్ల పాల దిగుబడిపై ప్రభావం పడుతుంది. దిగుబడి తగ్గుతుంది. మేత సరిగా తీసుకోవు. ఆకలి మందగిస్తుంది. మేత తినకపోవడంతో పశువులు బలహీనంగా తయారవుతాయి. పశువులు జ్వరం బారిన పడతాయి. పశువుల శరీర ఉష్ణోగ్రత అధికంగా పెరిగిపోతుంది. సకాలంలో పశు వైద్యులకు చూపించాలి. చర్మం దురద వచ్చి పుండ్లు పడుతుంది. దురదలు, ఇతర అలర్జీకి వైద్యుల సలహా మేరకు మందులు వాడాలి.

**ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి.?**

పశువులను పాక లేదా షెడ్డులోకి తరలించే ముందు దోమలు లోనికి వెళ్లకుండా చూడాలి. పశువులను షెడ్లు/పాకలో కట్టేసిన తరువాత దోమ తెరలు కట్టి తెరకు రంధ్రాలు లేకుండా చూడాలి. సాయంత్రం వేప ఆకుతో పొగ పెట్టాలి. పశువులను కట్టే పాక/షెడ్డు చుట్టూ గుబురు పొదలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలి. పశువులను కట్టేసే ప్రదేశాన్ని సిమెంటుతో ఫ్లోరింగ్ చేసుకోవాలి. తద్వారా పశువుల కాళ్ల వద్ద మురుగు, వ్యర్థాలు నిల్వ ఉండవు. షెడ్డును ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, మంచి నీటితో కడగాలి. తద్వారా వచ్చిన నీరు కాలువ ల్లోకి మళ్లించాలి. పశువుల వ్యర్థాలు, అవి తినగా వదిలేసిన మేత నిల్వ ఉంచకూడదు. ప్రాంగణాన్ని శుభ్రపరుచు కోవాలి. పశువులకు నీటిని అందించే కుడితి తొట్టెల్లో నీటిని నిల్వ ఉంచకుండా శుభ్రంగా ఉండేలా చూడాలి. పాక/షెడ్లల్లో మేత వేసేందుకు గాడి ఎక్కువ లోతులో ఉంచుతున్నారు. మూడు అడుగుల కన్నా ఎక్కువగా లోతులో గాడి ఉంచితే మేతలో దోమలు చేరి పశువులు మేత తినే సమయంలో వాటిని బాధిస్తాయి. కేవలం అరడుగు నుంచి అడుగు తోతు, రెండు అడుగుల వెడల్పు మాత్రమే మేత గాడి ఉండేలా చూడాలి.

**పాడి రైతుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.?**

పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. ఇప్పటికే గ్రామాల్లోని షెడ్లు పెద్దఎత్తున నిర్మాణం జరిగింది. పశు వైద్య సహాయకులు రైతులకు పలు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఇప్పటివరకూ మూగజీవాలు అనారోగ్యానికి గురైతే రైతులు అందుబాటులో ఉన్న పశు వైద్య సిబ్బందిని సంప్రదించి మందులు వేసేవారు. దీంతో కొన్ని పశువులు కోలుకునేవి. మరికొన్ని గుర్తు తెలియని వ్యాధితో చనిపోయేవి.

**పశువుల ఆరోగ్యానికి ఎటువంటి భరోసా కల్పిస్తున్నారు.?**

పశువుకు సంక్రమించిన వ్యాధి ఏమిటో కచ్చితంగా తెలిసేది కాదు. వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల (లేబొరేటరీ) అందుబాటులో లేకపోవడంతో పశువులు చనిపోయి రైతులు నష్టపోయేవారు. లేబరటరీలు ఉంటే పశువులను కాపాడవచ్చని గ్రహించిన ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. తద్వారా మూగజీవాల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తోంది.

## యానాం వార్తలు

ఎంపికైన నూతన కార్యవర్గం, యూనియన్ సభ్యులు

### నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - యానాం

శ్రీ లక్ష్మీ వినాయక టెంట్ సప్లయర్స్ యూనియన్ యానాం నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఆదివారం స్థానిక అంబేద్కర్ నగర్లోని కంచర్ల రామకబుష్ణయ్య, పద్మావతి కల్యాణ మండపంలో యానాం పరిసర ప్రాంతాల్లోని టెంట్‌హౌస్, లైటింగ్, డెకరేషన్స్, సౌండ్స్, ఎల్ఇడి స్క్రీన్స్ వ్యాపారం చేసే వర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా శేరు మురళి, అధ్యక్షులుగా మేడిశెట్టి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ర్యాలీ సుధాకర్, సెక్రటరీగా నిమ్మకాయల భవన్నారాయణ, జాయింట్ సెక్రెటరీగా అద్దంకి దుర్గాబాబు, ట్రెజరర్‌గా బొండాడ నవీన్, గౌరవ సలహాదారునిగా మెల్లం మహేష్, కార్యవర్గ సభ్యులుగా జి.సింహాచలం, ఎ.ఆదినారాయణ, ఆర్.శ్రీను, చిట్టినాయుడు, జె.వెంకటరమణ ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ భీమేశ్వర లైటింగ్ యూనియన్ ప్రతినిధి వాసంశెట్టి చినబాబు, తాళ్ళరేవు కాలభైరవ లైటింగ్ యూనియన్ ప్రతినిధులు యావారం సత్యనారాయణ, మల్లాడి సత్తిబాబు తదితరులు పాల్గొని మాట్లాడారు.

అవార్డు అందుకుంటున్న బంక్ యాజమాని మల్లాడి రఘువంశీ, చైతన్య

### ఫ్లాస్ ఐఒసి బంక్‌కు అవార్డులు

ప్రజాశక్తి - యానాం

స్థానిక జిఎంసి బాలయోగి క్రీడామైదానంలోని వైఎస్ఆర్ స్టేడియంలో విశాఖపట్నం రిజియన్ పరిధిలోని ఇండియాన్ ఆయిల్ కంపెనీకి చెందిన కాకినాడ, అమలాపురం ఆర్ఎస్ఎ పరిధిలోని ఐఒసి డీలర్స్‌కు షటిల్ టోర్నమెంటు నిర్వహించారు. ఈ టోర్నమెంటులో మొత్తం 13 జట్లు పాల్గొన్నాయి. వీటిలో విజేతగా యానాం బైపాస్‌లోని ఫ్లాస్ ఐఒసి బంక్ యాజమాని మల్లాడి రఘువంశీ, చైతన్యలు విజేతలుగా నిలిచారు. రన్నర్లుగా రాజబాబు, మహేశ్వరరావులు నిలిచారు. ఈ సందర్భంగా విజేతలకు ఐఒసి డివిజినల్ మేనేజర్ హెచ్.బుచ్చయ్య, మేనేజర్ చైతన్య, సేల్ ఆఫీసర్ వెంకటష్ బహుమతులను అందజేశారు. అనంతరం యానాం అగ్నికుల క్షత్రియ కాశ్యణమండపంలో ఐఒసి డీలర్‌సకు టీమ్ బిల్డింగ్ యాక్టివిటీలో భాగంగా డీలర్స్ ఆఫీసర్స్ సమావేశం జరిగింది. ఐఒసికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అనంతరం వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐఒసి బంక్‌లకు ఆవార్డులను అందజేశారు. యానాం రీజియన్ పరిధిలోని యానాం బైపాస్ లోని ఫ్లాష్ బంక్ నాలుగు ఆవార్డులను దక్కించుకుంది. ఈ సందర్భంగా ఐఒసి ఫ్లాస్ బంక్ యాజమాని మల్లాడి రఘువంశీకి అతిథులు అవార్డులను అందజేశారు.

### సాల్ట్ ఎసి తీరు అభ్యంతరకరం

ప్రజాశక్తి - కరప

సాగునీటి డ్రెయిన్ కాలువ పూడికతీత పనులను సాల్ట్ అసిస్టెంట్ కమిషనర్ మహేష్‌కుమార్ అడ్డుకోవడం అభ్యంతరకరమని జనసేన నాయకుడు ముద్రగడ రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి సాల్ట్ భూములు ఆక్రమణకు గురై అనాధికారకంగా ఆక్వా సాగు చేస్తున్నా పట్టించుకోని సాల్ట్ అసిస్టెంట్ కమిషనర్ ఎంఎల్ఎ పంతం నానాజీ చొరవతో రైతులు కాలువలో పూడిక తీత చేస్తుంటే అడ్డుకోవడం దారుణమన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.



నివాళులర్పిస్తున్న మంత్రి సుభాష్

### నామవానిపాలెం సర్పంచ్ మృతి

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని నామవానిపాలెం సర్పంచ్ భూపతిరాజు వెంకట సూర్యనారాయణరాజు(65) గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు స్థానికులు చెప్పిన వివరాలు ప్రకారం..ఆదివారం ఉదయం ఆక్వా చెరువుల వద్దకు వెళ్లారు. ఈ సమయంలో గుండె నొప్పిగా ఉందని ఇంటికి రాగా కుటుంబ సభ్యులు యానం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సూర్యనారాయణరాజుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హుటాహుటీన నామవానిపాలెంకు చేరుకుని ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, నాయకులు ఆయనకు నివాళులర్పించారు.

# స్మార్ట్ మీటర్లు రద్దు చేసే వరకు పోరాటం

ప్రజాశక్తి - సామర్లకోట, కాకినాడ

సామర్లకోటలో మాట్లాడుతున్న మధు

విద్యుత్ స్మార్ట్ మీటర్ల వ్యవస్థను రద్దు చేసే వరకూ పోరాటం తప్పవని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.మధు అన్నారు. ఈ నెల 15 16 తేదీల్లో సామర్లకోటలో నిర్వహించనున్న సిపిఐ జిల్లా ద్వితీయ మహాసభలు సన్నాహక ఏర్పాట్లపై ఆదివారం స్థానిక విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డారు. సిపిఐ జిల్లా మహాసభల్లో భాగంగా జూలై 16న ఉదయం 10 గంటలకు సామర్లకోట నీలమ్మ చెరువు గట్టు వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నట్టు, అనంతరం గాంధీ బొమ్మ వరకు ప్రదర్శన జరుగుతుందని ప్రకటించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి పెదిరెడ్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ మడగల రమణ, నాయకులు అర్జున్‌రావు, సూరిబాబు, నక్క శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**నగర మహాసభ**

స్థానిక పొన్నంమండ రామచంద్రరావు భవన్‌లో నగర 23వ మహాసభ పప్పు ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. తొలుత పార్టీ పతకాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ పొన్నమండ రామచంద్రరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో పెద్దఎత్తున పరిశ్రమలు వస్తాయని అంతా ఎదురుచూశారు కాని, ఏడాది పాలనలో ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని విమర్శించారు. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి టి.అన్నవరం, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.భవాని, జయకుమార్, కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

వైద్య సేవలందిస్తున్న సిబ్బంది

మండలంలోని లింగంపర్తి గ్రామంలో ఆదివారం వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో రామకృష్ణ పరమహంస హస్పటల్ సిబ్బంది ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పిఎసిఎస్ అధ్యక్షుడు పెంటకోట మోహన్, జ్యోతుల పెద్దబాబు ప్రారంభించి మాట్లాడారు. వివేకానంద సేవా సమితి అందిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అన్నారు. శరీరంలో అతి సున్నితమైన, ప్రధానమైన కంటిని సంరక్షించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో 150 మందికి పరీక్షలు నిర్వహించి మందులు కళ్ళ జోళ్ళు అందజేశారు. 15 మందిని ఐఒఎల్ ఆపరేషన్ నిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు. ఈ కార్యక్రమంలో సమితి ఛైర్మన్ మైరాల నాగేశ్వరరావు, తాళ్లూరి బాలాజీరావు, నూకతాటి ఈశ్వరుడు, పెంటకోట మోహన్, పరుపుల నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### సత్ప్రవర్తనతో నడుచుకోవాలి

ప్రజాశక్తి - పిఠాపురం

చెడు నడత కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో ఉండాలని సిఐ జి.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్‌కు పోలీస్ స్టేషన్ వద్ద కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు నడత కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో ఉండాలని, ఏ విధమైన గొడవలు, కొట్లాట కేసులలో ఇన్వాల్వ్ అవ్వకూడదన్నారు. ఎవరైనా ఏదైనా కేసులలో ఇన్వాల్వ్ అయితే వారి బెయిలు రద్దు అవ్వుతుందన్నారు. ఎక్కడ కేసు నమోదైనా మీకు సంబంధించిన అన్ని వివరాలు నమోదు అవుతాయని అన్నారు. గంజాయి రవాణా, జూద క్రీడలు, అసాంఘిక కార్యకలాపాలు, వంటి చట్ట వ్యతిరేక పనులు చేపడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఎస్‌కె.జానీభాషా, జి.వెంకటేష్, ఎం. రామకృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### వైసిపి మండల ఉపాధ్యక్షునిగా భూమాడ

ప్రజాశక్తి - జగ్గంపేట

నరసింహంను సత్కరిస్తున్న భూమాడ

వైసిపి మండల ఉపాధ్యక్షునిగా భూమాడి గణపతిరావు, ప్రధాన కార్యదర్శిగా సప్ప రఘునాథ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త తోట నరసింహంను ఆదివారం వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తోట నరసింహంను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కరుటూరు వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

### శాకాంబరిగా నూకాలమ్మ అమ్మవారు

ప్రజాశక్తి - పెద్దాపురం, సామర్లకోట

పెద్దాపురం మండలం కాండ్రకోటలోని నూకాలమ్మ అమ్మవారిని ఆదివారం శాకాంబరి అమ్మవారిగా తీర్చి దిద్ది ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్య నిర్వహణాధికారి రాంబాబురెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారిని వివిధ కాయగూరాలు, ఆకుకూరలతో అలంకరించారు. మహిళలకు తీర్థప్రసాదాలను అందజేశారు. అలాగే సామర్లకోట గ్రామ దేవత నూకాలమ్మ అమ్మవారు శాఖంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. భీమేశ్వరాలయం దీపారాధన సంఘం కార్యకర్తలు అమ్మవారిని ఆలయ ప్రాంగణాన్ని కూరగాయలతో పలు రకాల ఆకుకూరలతో పండ్లతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మద్దుకూరి జోగారావు, నాయకులు వల్లూరు బుల్లయ్య, గోలి రాంబాబు యార్లగడ్డ శ్రీను, గోలి శ్రీను, కూనంశెట్టి అర్జునుడు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పశువులమ్మ అమ్మవారికి బోనాలు ప్రదర్శన తొలిసారిగా నిర్వహించారు.

### మహిళలకు రక్షణ కరువు

ప్రజాశక్తి - పిఠాపురం

రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. కృష్ణా జిల్లా జడ్‌పి ఛైర్‌పర్సన్ హారికపై దాడి అమానుషమని అన్నారు. ఒక మహిళ నాయకురాలు వాహనంపై బండరాళ్లతో దాడి చేసి, అసభ్య పదజాలంతో దూషించడం ఆవేదన కలిగించిందన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందన్నారు. హోం మంత్రి అనిత ఈ ఘటనకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళా నాయకురాలిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.

### పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ అమ్మవారి జాతర సందర్భంగా 3వ ఆదివారం యాత్రికులు పోటెత్తారు. క్యూలైన్లో ఉన్న యాత్రికులు అందరూ వేగవంతంగా దర్శనం చేసుకునేందుకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది చర్యలు తీసుకున్నారు. క్యూలైన్లలో ఉన్నవారికి మంచినీరు, పిల్లలకు, వృద్ధులకు పాలు పంపిణీ చేశారు. మరిడమ్మ జాతరకు యాత్రికులు పెద్దఎత్తున రావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కల్గింది. పెద్దాపురం మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే బస్సులు, భారీ వాహనాలను ఎడిబి రోడ్డు మీదుగా మళ్లించినట్లు ఎస్ఐ వి.మౌనిక తెలిపారు.

పాలాభిషేకం చేస్తున్న మహిళలు

### సిఎం, ఎంఎల్ఎ చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తల్లికి వందనం లబ్ధిదారులు సిఎం చంద్రబాబు, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆదివారం స్థానిక జైభీమ్ పేటలో జరిగిన ఈ కార్యక్రమం టిడిపి నాయకుడు జక్కల ప్రసాద్‌బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావులను సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని జక్కల ప్రసాద్‌బాబు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎంఎల్ఎ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా జై భీమ్‌పేట, సుంకటరేవులో పిఐఎల్ కంపెనీ రూ.20 లక్షల సిఎస్ ఆర్ నిధులతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనానికి ఎంఎల్ఎ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్లమూరి సతీష్, రాంబాబు, దున్న సింహాద్రమ్మ, దున్న నరేష్, లక్ష్మణరావు, అఖిల్ పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE I ADDL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**I.A.1526/23 in O.S 168 /19.**

**BETWEEN:**
Y. Sanni Babu and others
**PETITIONERS/PLAINTIFFS.**
**And**
A. LAKSHMI KUMAR and another
**DEFENDANT/Respondents**
**Respondents: N. 3 to 4.:**
**3.Smt Yerramsetti Lakshmi**
W/o Late Sanni Babu aged 55 years,
**4. Yerramsetti Narasamnma**
D/o Late Sanni Babu aged about 45 years,
**5.Yerramsetti Naga Raju**
S/o Late Sanni Babu,
All No 3 to 5 of the above Respondents are residing at D.No. 1-21-7/1, Rajarapu veedhi, Near Nookalamma Temple, kondayyua palem, Kakinada. Proposed parties as Defendants No. 3 to 5.

**SUIT SUMMONS**

Where as the above named petitioner/Plaintiff has filed a petition to implead the legal representatives of Plaintiff No. 1 on record wherein You are hereby Summoned to appear in the Honourable Court in Person or through a Pleader duly instructed and able to answer all material question relating to the petition or who shall be accompanied by some person able to answer all such questions on the **13-08-2025 at 10.30 a.m.,** to answer the same and File counter within 30 days from the date of receipt of this Notice and in default of your appearance on that day and hour before mentioned, the suit will be heard and determined in your absence.

**(By order of the Honourable Court)**
**PURREY APPA RAO, Advocate.**
**Door No. 12-10-02, Prakasarao Peta, Visakhapatnam.**
**Mobile No.98493 57747**

**IN THE HONOURABLE COURT OF THE I ADDL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**I.A.1525/23 in O.S 168/19.**

**BETWEEN:**
Y. Sanni Babu and others
**PETITIONERS/PLAINTIFFS.**
**And**
A. LAKSHMI KUMAR and another
**DEFENDANT/Respondents:**
**Respondents: N. 3 to 4.:**
**3.Smt Yerramsetti Lakshmi**
W/o Late Sanni Babu aged 55 years,
**4. Yerramsetti Narasamnma**
D/o Late Sanni Babu aged about 45 years,
**5.Yerramsetti Naga Raju**
S/o Late Sanni Babu,
All No 3 to 5 of the above Respondents are residing at D.No. 1-21-7/1, Rajarapu veedhi, Near Nookalamma Temple, kondayyua palem, Kakinada. Proposed parties as Defendants No. 3 to 5.

**SUIT SUMMONS**

Where as the above named petitioner/Plaintiff has filed a petition to condon delay set a side the abatement in bringing the legal representatives of Plaintiff No. 1 on record wherein You are hereby Summoned to appear in the Honourable Court in Person or through a Pleader duly instructed and able to answer all material question relating to the petition or who shall be accompanied by some person able to answer all such questions on the **13-08-2025 at 10.30 a.m.,** to answer the same and File counter within 30 days from the date of receipt of this Notice and in default of your appearance on that day and hour before mentioned, the suit will be heard and determined in your absence.

**(By order of the Honourable Court)**
**PURREY APPA RAO, Advocate.**
**Door No. 12-10-02, Prakasarao Peta, Visakhapatnam.**
**Mobile No.98493 57747**

### ఘనంగా పోలేరమ్మ ముత్యాలమ్మ తీర్థం

ప్రజాశక్తి - తాళ్లరేవు

పోలేకుర్రు గ్రామ దేవత పోలేరమ్మ తల్లి, తాళ్ళరేవు గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE, PEDDAPURAM**
**A.S.No.85 / 2018**

Between:
**Nekkanti Rama Rao** ...Appellant/Plaintiff
and
**1) Mekala Sri Rama Anjaneyulu** and another ...Respondents/Defendants

**To:**
**R1: Mekala Sri Rama Anjaneyulu,** S/o. (Late) Narasimha Rao, Jr. Asst. D.L.P.O. Office, Peddapuram, R/o. D.No.2-88, Simhadri Nagar, Valasapaka, Kakinada.

పై నెంబరు అప్పీలు దావాలో 1వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు అప్పీలు సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**25-07-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అప్పీలు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

**బోయనపల్లి రాధాకృష్ణ**
**A.అనిల్‌కుమార్ రాజా**
అడ్వకేట్స్, డో.నెం.6-1-9, జవహార్ వీధి కాకినాడ, కాకినాడ జిల్లా, సెల్: 9440323951

**IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE, KAKINADA**
**A.S.No.230 / 2019**

Between:
**Baki Srinivasa Rao** ...Appellant/Plaintiff
and
**1) Baki Adilakshmi** (died)
**2) Baki Narasimha Murthy**
**3) Dupana Kanaka Ratnam**
**4) Byreddi Chitti Laxmi** ...Respondents/Defendants

**To: R3: Dupana Kanaka Ratnam,** W/o. Venkata Ramana, Hindu, Housewife, D.No.4-14, Kovvada, Kakinada Rural.
**R4: Byreddi Chitti Laxmi,** W/o. Byreddi Apparao, Hindu, Housewife, D.No.21-50-9, Pedagantyada, Gajuwaka, Visakhapatnam District.

పై నెంబరు అప్పీలు దావాలో 3వ మరియు 4వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**21-07-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అప్పీలు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

**బోయనపల్లి రాధాకృష్ణ**
**A.అనిల్‌కుమార్ రాజా**
అడ్వకేట్స్, డో.నెం.6-1-9, జవహార్ వీధి కాకినాడ, కాకినాడ జిల్లా, సెల్: 9440323951

**మహారాజశ్రీ 3వ అదనపు సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టు:కాకినాడ**
**OS 982/2019**

**Between:**
గంగాబత్తుల వెంకట భూషణ్ రావు ...వాది
మరియు
నందూరి మణి @ మాణిక్యాలరావు వగైరా ...ప్రతివాదులు

**3వ ప్రతివాది:**
నందూరి మహాలక్ష్మి D/o నందూరి మణి @ మాణిక్యాలరావు R/o Door No.33-3-4, వుర్రింకలవారి వీధి, పెద మార్కెట్, కాకినాడ, కాకినాడ అర్బన్ మండలం.

**4వ ప్రతివాది:**
నందూరి శేఖర్,S/o నందూరి మణి @ మాణిక్యాలరావు R/o Door No.33-3-4, వుర్రింకలవారి వీధి, పెద మార్కెట్, కాకినాడ, కాకినాడ అర్బన్ మండలం.

పై నెంబర్ దావాలో 3 మరియు 4 ప్రతివాదులైన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఎన్ని పర్యాయములు సమన్లు పంపినప్పటికి తీసుకొనక కాలయాపన చేస్తునందువల్ల మీ హాజరు నిమిత్తం **ది.21-07-2025** తేదీన ఉదయం **గం.10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు ఏమైన ఉన్నచో కోర్టు వారికి తెలుపగలరు లేనిచో పై దావా మీ పరోక్షమున తీర్పు ఇచ్చెదరు.

**కూన వెంకట్రావు**
అడ్వకేట్, అరవిందనగర్,
Door No.2-7, పండూరు జంక్షన్,
కాకినాడ రూరల్ మండల్

ప్రకటన

**మహారాజశ్రీ గౌరవనీయులైన VII అడిషనల్ జిల్లా అండ్ సెషన్సు కోర్టు పెద్దాపురం**
**OP 213/2024**
**(DIVORCE OP)**

బిట్వీన్
కడారి రాజా ...పిటిషనర్
మరియు
కడారి జోత్స్న ...రెస్పాండెంటు

పిటిషనర్ అయిన కడారి రాజా S/o. చంద్రరావు, రెస్పాండెంటు అయిన కడారి జోత్స్న W/o. రాజా D/o.నక్కా చిన సూరిబాబు (లేటు) మండపం గ్రామం, శంఖవరం మండలం, కాకినాడ జిల్లా అనువారిపై DIVORCE OP No.213/2024 గా గౌరవనీయ VII అడిషనల్ జిల్లా అండ్ సెషన్సు కోర్టు పెద్దాపురంలో కేసు దాఖలు చేసి ఉన్నారు. పై నెంబరు కేసులో కోర్టు వారి నుండి రెస్పాండెంటుకి ఎన్నిసార్లు నోటీసులు , సమన్లు పంపినా తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. రెస్పాండెంటు హాజరు నిమిత్తం గౌరవనీయ కోర్టు వారు కేసు వాయిదా **ది.17-07-2025వ** తేదీన వేసి ఉన్నారు. **ది.17-07-2025వ** తేదీన రెస్పాండెంటు స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరై తమ ఆక్షేపణలు తెలియ చేసుకొనవలసినదిగా ఆవిధంగా హాజరు కాకుండా ఆక్షేపణలు తెలియచేయని యెడల రెస్పాండెంటు పరోక్షమున కేసు తీర్మానించబడునని కోర్టు వారి ఆర్డరుపై ఈ ప్రకటన ద్వారా తెలియ చేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరుపై)

**N.V.V.S.S.N.L.Devi**
అడ్వకేట్, ఏలేశ్వరం
9989359545